క్లుప్తంగా

మంత్రి పెద్దిరెడ్డి పర్యటన విజయవంతం చేయండి

మడకశిర: మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి శనివారం మడకశిరలో జరిపే పర్యటనను విజయవంతం చేయాలని అసెంబ్లీ ఎన్నికల ఇన్‌చార్జ్ అనంతరాజు, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శులు వైసీ గోవర్ధన్‌రెడ్డి, వైఎస్ రవిశేఖర్‌రెడ్డి, రంగేగౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి జీబీ శివకుమార్ ఒక ప్రకటనలో కోరారు. పట్టణంలోని అసెంబ్లీ అభ్యర్థి ఈరలక్కప్ప ఇంటి ఆవరణలో ఉదయం 10 గంటలకు ఏర్పాటు చేసిన నియోజకవర్గ స్థాయి పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, పార్టీ వివిధ కమిటీల సభ్యుల సమావేశంలో మంత్రి పాల్గొంటారన్నారు.

మొక్కజొన్న పంటకు నిప్పు

మడకశిరరూరల్: మండల పరిధిలోని హారేసముద్రం గ్రామ సమీపంలో తన మొక్కజొన్న పంటకు శుక్రవారం గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు పెట్టారని బాధిత రైతు నాగప్ప తెలిపారు. మంటలు ఎగసిపడటంతో వెంటనే అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించామన్నారు. వారు మంటలను అదుపు చేయడంతో చుట్టు పక్కల ఉన్న మొక్కజొన్న పంటకు మంటలు వ్యాపించలేదన్నారు. జరిగిన నష్టాన్ని పరిశీలించి న్యాయం చేయాలని రైతు కోరారు.

బాధితుడికి ఆర్థిక సాయం



ఆర్థికసాయం అందిస్తున్న ఎంపీపీ భర్త కామరాజు

అగళి: నియోజకవర్గంలో ఈ నెల 7న ఎన్నికల ప్రచారంలో భాగంగా వైఎస్సార్‌సీపీ నాయకులు బైక్ ర్యాలీ నిర్వహించారు. అయితే మండల పరిధిలోని రామనపల్లికి చెందిన వైఎస్సార్‌సీపీ కార్యకర్త బాలకృష్ణ బైక్ అదుపు తప్పిపడిపోవడంతో గాయాలయ్యాయి. ప్రస్తుతం బాలకృష్ణ తుమకురులో ఓ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. శుక్రవారం స్వగ్రామానికి వెళ్లి బాధితుడి కుటుంబ సభ్యులకు వైఎస్సార్‌సీపీ తరఫున రూ.50 వేల ఆర్థికసాయాన్ని సర్పంచ్ కృష్ణ , ఎంపీపీ భర్త కామరాజు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ భర్త సతీష్, మాజీ సర్పంచ్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా విగ్రహ ప్రతిష్ట



పూజల్లో పాల్గొన్న గుడ్డంపల్లి వేణురెడ్డి

హిందూపురం: హిందూపురం మండలం బాలంపల్లి గ్రామంలో చెన్నకేశవస్వామి, పోతులరాజు స్వామి విగ్రహ ప్రతిష్ట ఘనంగా జరిగింది. కార్యక్రమానికి వైఎస్సార్‌సీపీ నాయకుడు గుడ్డంపల్లి వేణురెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ జయలక్ష్మి, అశ్వత్, నారాయణరెడ్డి, నాయకులు అమర్నాథ్‌రెడ్డి, పోతిరెడ్డి, శ్రీనాథ్‌రెడ్డి, నాగభూషణ్‌రెడ్డి, ఓబుల్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వలంటీర్ల రాజీనామా



రాజీనామా పత్రాలను ఎంపీడీఓకు అందజేస్తున్న వలంటీర్లు

చిలమత్తూరు: మండలంలోని సోమఘట్ట పంచాయతీకి చెందిన 9 మంది వలంటీర్లు శుక్రవారం రాజీనామా చేశారు. ఈ మేరకు వారు ఎంపీడీఓ రామ్‌కుమార్‌కు రాజీనామా పత్రాలు అందజేశారు. వారు మాట్లాడుతూ తాము ఎంతో పారదర్శకంగా కుల, మత, పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందేలా పని చేశామన్నారు. అయినా చంద్రబాబు, పవన్‌కల్యాణ్ తమపై కక్ష కట్టి ప్రజాసేవకు దూరం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజా సేవకు అవకాశం ఇచ్చిన సీఎం జగన్ కోసం ఇక నుంచి ప్రత్యక్షంగా పనిచేస్తామన్నారు.

కోడలి గెలుపు కోసం అత్త మామల ప్రచారం



కొటిపిలో ప్రచారం చేస్తున్న దీపిక అత్త, మామ రత్నమ్మ, గోవిందరెడ్డి

హిందూపురం: వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి టీఎన్.దీపిక గెలుపుకోసం ఆమె అత్త మామలు గోవిందరెడ్డి, రత్నమ్మతో పాటు ఆడపడుచు అంబిక ఇంటింటికీ వెళ్లి ప్రచారం చేపట్టారు. శుక్రవారం హిందూపురం మండలం కొటిపి గ్రామ పంచాయతీ పరిధిలో ఇంటింటికీ వెళ్లి ఫ్యాన్ గుర్తుకు ఓటేయాలని అభ్యర్థించారు. దీపికను ఎమ్మెల్యేగా గెలిపించుకుంటే హిందూపురంలో స్థానికంగా ప్రజలందరికీ అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరిస్తారన్నారు.

నాడు అధ్వానం..
నేడు ఆదర్శం

- గత టీడీపీ ప్రభుత్వ పాలనలో అన్ని వర్గాల ప్రజలకూ కష్టాలే
- ఆ రోజులు మాకొద్దు బాబూ అంటున్న జనం
- వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో అమలమవుతున్న సంక్షేమ పథకాలపై హర్షం

గత టీడీపీ ప్రభుత్వ పాలన అన్ని వర్గాల ప్రజలకు అప్పటి ప్రభుత్వం చుక్కలు చూపించింది. రైతులకు విత్తనకాయల పంపిణీ దగ్గరి నుంచి విద్యుత్ సరఫరా దాకా... పేదలకు పింఛన్ల నుంచి వివిధ రకాల సంక్షేమ పథకాల వర్తింపులో ప్రజలను అనేక ఇబ్బందులకు గురిచేశారు. నాటి రోజులను గుర్తు చేసుకుంటేనే వెన్నులో భయం పుడుతోందని... అప్పటి రోజులు మాకొద్దు బాబూ అంటూ పలువురు తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో ఇంటి వద్దకే సంక్షేమ ఫలాలను అందించడంతో పాటు వ్యవసాయానికి అన్ని విధాలా అండగా నిలుస్తున్నారని హర్షం వ్యక్తం చేస్తున్నారు

– మడకశిరరూరల్:

గతంలో ఎన్నో ఇబ్బందులు పడ్డా



గత టీడీపీ ప్రభుత్వంలో పింఛన్ తీసుకునేందుకు ఇబ్బందులు పడుతూ గంటల తరబడి క్యూలో నిలబడాల్సిన పరిస్థితి ఉండేది. అప్పట్లో ప్రతి నెలా పింఛన్ కోసం అవస్థలు పడాల్సి వచ్చేది. అయితే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి మా కష్టాలు తప్పాయి. ప్రతి నెల 1వ తేదీనే ఠంచనుగా తెల్లవారుజామునే వలంటీర్ ఇంటి వద్దకే పింఛన్ ఇచ్చారు. మాలాంటోళ్లకు వైఎస్ జగన్ దేవుడే.

– సంజీవమ్మ , సీ కొడిగేపల్లి

రైతుకు అండగా ఆర్బీకేలు



గత టీడీపీ ప్రభుత్వంలో వేరుశనగ విత్తన కాయల కోసం పనులన్నీ వదిలి మండల కేంద్రానికి వెళ్లి ఉదయం నుంచి సాయంత్రం వరకూ పడిగాలుపులు కాయాల్సి వచ్చేది. ఎరువులు పొందేందుకూ అదే పరిస్థితిని ఎదుర్కొన్నాం. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత గ్రామస్థాయిలో ఆర్బీకేలను ఏర్పాటు చేయడంతో గంట వెంటనే విత్తన కాయలు, ఎరువులు ఇస్తున్నారు. మాకు అన్ని విధాలా ఆర్బీకేలు అండగా ఉన్నాయి.

– హిమంత్‌రాజు, రైతు, హారేసముద్రం

ఆ కష్టాలు వద్దే వద్దు



వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి వ్యవసాయ రంగానికి రోజూ 9 గంటలు సరఫరా చేస్తున్నారు. లోఓల్టేజ్, విద్యుత్ కోత లేదు. దీంతో బోరు బావుల కింద ఎక్కువ విస్తీర్ణంలో వివిధ పంటలను సాగు చేస్తున్నాం. గత టీడీపీ ప్రభుత్వం బోర్లల్లో నీరు ఉన్నా లోఓల్టేజ్, అప్రకటిత విద్యుత్ కోతతో ఇబ్బంది పడేవాళ్లం. కరెంటు కోసం రాత్రంతా పొలాల్లో పడిగాపులు కాసేవాళ్లం. ఆ కష్టాలు మాత్రం మళ్లీ వద్దంటే వద్దు.

– రామాంజినేయులు, రైతు, ఆర్ అనంతపురం

నాడు



మడకశిర తహసీల్దార్ కార్యాలయం వద్ద విత్తన కాయల కోసం క్యూ లైన్‌లో రైతుల అవస్థలు (ఫైల్)



మడకశిర నగర పంచాయతీ కార్యాలయం వద్ద పింఛన్ కోసం వృద్ధుల ఎదురు చూపులు (ఫైల్)



రొళ్ల మండలం టీడీ పల్లి వద్ద విద్యుత్ రాక కోసం రాత్రిపూట పడిగాపులు కాస్తున్న రైతులు (ఫైల్)

నేడు



మోరుబాగల్‌లోని రైతు భరోసా కేంద్రం వద్ద విత్తన కాయలను రైతులకు పంపిణీ చేస్తున్న వ్యవసాయాధికారులు (ఫైల్)



మడకశిర రూరల్ మండలం సీ కొడిగేపల్లిలో ఇంటి వద్దనే వృద్ధురాలికి పింఛన్ అందిస్తున్న దృశ్యం (ఫైల్)



వ్యవసాయ బోరులో నీరు పుష్కలంగా వస్తుండటంతో పనిలో నిమగ్నమైన రైతు

వైఎస్సార్‌సీపీలో చేరిక

హిందూపురం: వైఎస్సార్‌సీపీతోనే ముస్లిం మైనార్టీల సంక్షేమాభివృద్ధి సాధ్యమని వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ నాయకుడు గుడ్డంపల్లి వేణురెడ్డి అన్నారు. శుక్రవారం మున్సిపాల్టీ పరిధిలోని 3వ వార్డు ఆర్టీసీ కాలనీలో కౌన్సిలర్ లక్ష్మి, మహేష్ గౌడ్ ఆధ్వర్యంలో ముస్లిం మైనార్టీ నాయకులను మర్యాద పూర్వకంగా కలిసి మాట్లాడారు. వైఎస్సార్‌సీపీ ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు శాంతమ్మ, దీపికలను గెలిపించాలని కోరారు.అనంతరం ఇటీవలే టీడీపీలో చేరిన ఆసిఫ్‌తో పాటు మైనార్టీ నాయకులకు వైఎస్సార్‌సీపీ కండువా వేసి పార్టీలో ఆహ్వానించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జబీవుల్లా, నాయకులు దాదు, నక్కలపల్లి శ్రీరామ్ రెడ్డి, బేరింగ్ మస్తాన్, షబ్బీర్, అన్సార్, బాషా, ఖలీల్, కృష్ణ, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మడకశిరరూరల్: మండల పరిధిలోని జమ్మానిపల్లికి చెందిన నరసింహమూర్తి, నరసింహారెడ్డి వారి అనుచరులతో శుక్రవారం వైఎస్సార్‌సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి వైఎస్ రవిశేఖర్‌రెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలోకి చేరారు. వారికి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు రామలింగప్ప, అది,జగన్నాథ్, గంగాధరప్ప,తిప్పన్న,అంజినప్ప, రవి, నరసింహ పాల్గొన్నారు.



గుడిబండ: ఆహ్వానిస్తున్న జిల్లా ప్రధాన కార్యదర్శి జీబీ శివకుమార్



అమరాపురం: తిప్పేస్వామిని వైఎస్సార్‌సీపీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి ఈరలక్కప్ప



హిందూపురం: వైఎస్సార్‌సీపీలో చేరిన వారితో వేణురెడ్డి

గుడిబండ: మండల పరిధిలోని కుబరపల్లికి చెందిన టీడీపీ సీనియర్ నాయకుడు చిక్కన్న శుక్రవారం వైఎస్సార్‌సీపీలోకి చేరారు. వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి జీబీ శివకుమార్ ఆయనకు కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా చిక్కన్న మాట్లాడుతూ గత 30 ఏళ్లుగా టీడీపీలో ఉన్నా సరైన గుర్తింపు రాలేదని వాపోయారు. జగనన్న పాలనకు ఆకర్షితుడై వైఎస్సార్‌సీపీలో చేరుతున్నట్లు చెప్పారు. సర్పంచ్ అశ్వత్, నాయకులు చంద్రశేఖర్, నాగేంద్ర, నాగరాజు, పి చిక్కన్న తదితరులు పాల్గొన్నారు.

అమరాపురం: మండలంలోని ఆరోనపల్లికి చెందిన తిప్పేస్వామి టీడీపీ నుంచి శుక్రవారం ఎమ్మెల్యే అభ్యర్థి ఈరలక్కప్ప సమక్షంలో వైఎస్సార్‌సీపీలోకి చేరారు. ఆయనకు పార్టీ కండువా వేసి సాదరంగా ఆహ్వానించారు.

వైఎస్సార్‌సీపీతోనే సంక్షేమాభివృద్ధి



ఉప్పార్లపల్లిలో ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి ఈరలక్కప్ప

– వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఈరలక్కప్ప

అమరాపురం: రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ పథకాలు కొనసాగాలంటే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంతోనే సాధ్యమని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఈరలక్కప్ప పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని హనుమంతనపల్లి, బుల్లేపల్లి, కడతదహళ్లి, గౌంచిహట్టి, ఉప్పార్లపల్లి, బసవనపల్లి, ఆరోనపల్లి, ఆరోనపల్లి తాండా, కనకనపల్లి, ఆలదపల్లి గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి వాగేష్, రాష్ట్ర బీసీ విభాగం ఉపాధ్యక్షుడు హలుకూరు కాంతరాజు, సర్పంచులు గిరిజమ్మ, భాగ్యమ్మ ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్సార్‌సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి వాగేష్, మడకశిర అసెంబ్లీ ఎన్నికల ఇన్‌చార్జ్ అనంతరాజు, బీసీ విభాగం ఉపాధ్యక్షుడు హలుకూరు కాంతరాజు, ఎంపీపీ ఈరన్న మాట్లాడుతూ మే 13న జరిగే ఎన్నికల్లో మడకశిర ఎమ్మెల్యే అభ్యర్థి ఈరలక్కప్ప, హిందూపురం ఎంపీ అభ్యర్థి బోయ శాంతమ్మలకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈరలక్కప్ప స్థానికుడని, టీడీపీ అభ్యర్థి స్థానికేతరుడని మీకు ఈరలక్కప్ప కావాలో, 200 కిలోమీటర్ల దూరంలో ఉండే ఎంఎస్.రాజు కావాలో తేల్చుకోవాలన్నారు. అనంతరం ఎమ్మెల్యే అభ్యర్థి ఈరలక్కప్ప మాట్లాడుతూ తాను ఉపాధి కూలీ పని చేస్తూ జీవనం సాగిస్తున్నానని తెలిపారు. తన లాంటి పేద కుటుంబానికి చెందిన వారికి ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఎమ్మెల్యే టికెట్ ఇచ్చారన్నారు. తనను గెలిపిస్తే ప్రజాసేవకు అంకితమవుతానన్నారు. తనకు ఎలాంటి ఆశ లేదని, కేవలం ప్రజా సమస్యలు పరిష్కరించడమే ధ్యేయమన్నారు. మడకశిర నియోజకవర్గం అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

స్థానికుడిని గెలిపించండి

తాను మీ గ్రామానికి 10 కిలోమీటర్ల దూరంలో ఉన్నా. అయితే టీడీపీ అభ్యర్థి 200 కిలో మీటర్ల దూరంలో ఉన్నాడు. ఆయనకు ఓటేస్తే ఏ పని కావాలన్నా 200 కిలో మీటర్ల దూరం వెళ్లాలి. అదే తనకు ఓటేస్తే మీ గ్రామానికి వచ్చి సమస్యను పరిష్కరిస్తా.. మీకు ఎవరూ కావాలో ఆలోచించండి'అని ఈరలక్కప్ప ప్రజలకు సూచించారు. రాష్ట్ర కుంచిటి వక్కలిగ కార్పొరేషన్ చైర్‌పర్సన్ డాక్టర్ నళిని, జెడ్పీటీసీ సభ్యురాలు స్వారక్క, ఎంపీటీసీ కెంచప్ప, సర్పంచులు గిరిజమ్మ, భాగ్యమ్మ, డైరెక్టర్లు వీరక్యాతరాయప్ప, గగన, నేత్రావతి, మండల కన్వీనర్ త్రిలోక్‌నాథ్, నాయకులు నరసింహప్ప, ఆటో శివ, మంజునాథ, ఓదన్న, రంగస్వామి, క్రిష్టప్ప, కాంతరాజు, సన్నీరప్ప, రమేష్, యోగేష్, లోకేష్, చంద్రప్ప, నటరాజు,మంజునాథ, పిఆర్.మూర్తి, ఇషాక్, చిక్కన్న, శివకుమార్, తదితరులు పాల్గొన్నారు.

‘పురం’లో 8 నామినేషన్ల తిరస్కరణ

హిందూపురం: హిందూపురం నియోజకవర్గంలో రెండేసి నామినేషన్లతో కలిపి మొత్తం 35 నామినేషన్లు దాఖలు కాగా వాటిలో 21 నామినేషన్లను అధికారులు శుక్రవారం పరిశీలన చేశారు. స్క్రూటినీ తర్వాత 8 నామినేషన్లు తిరస్కరించడంతో 13 మంది అభ్యర్థుల నామినేషన్లు అంగీకరించినట్లు నియోజకవర్గ ఎలక్షన్ రిటర్నింగ్ అధికారి, జిల్లా సంయుక్త కలెక్టర్ అభిషేక్‌కుమార్ ప్రకటించారు. వైఎస్సార్‌సీపీ అభ్యర్థి టీఎస్.దీపిక, కాంగ్రెస్ అభ్యర్థి ఎం.హెచ్.ఈనాయతుల్లా, టీడీపీ అభ్యర్థి బాలకృష్ణ, బీఎస్పీ అభ్యర్థి శ్రీరాములు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమితి అభ్యర్థి కోడూమూరు నౌషాద్, ఎస్‌యూసీఐ అభ్యర్థి రవీంద్ర, జైభీంరావ్ భారత్ పార్టీ అభ్యర్థి నాగరాజు, సమాజ్ వాదీ పార్టీ అభ్యర్థి షేక్‌షౌకాత్, స్వతంత్ర అభ్యర్థులు పరిపూర్ణానందస్వామి, సాయినంది, మొహమ్మద్‌గౌస్, లోకేంద్రనాథ్, మాదన్నల నామినేషన్లను అంగీకరించారు. వెంకటేష్‌రెడ్డి, అనిల్‌కుమార్, వేణురెడ్డి, హసినాబాను, సురేష్, వసుంధరదేవి, పార్వతీ, శ్రీనివాసులు నామినేషన్లను తిరస్కరించారు.

మడకశిరలో 6 నామినేషన్లు...

మడకశిర: పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయంలో శుక్రవారం రిటర్నింగ్ అధికారి గౌరీశంకర్‌రావు ఆధ్వర్యంలో నామినేషన్ల పరిశీలన కార్యక్రమం జరిగింది. పరిశీలనలో 16 నామినేషన్లను అధికారులు ఆమోదించారు. సక్రమంగా లేని 6 నామినేషన్లను తిరస్కరించినట్లు ఆర్ఓ గౌరీశంకర్‌రావు తెలిపారు. వైఎస్సార్‌సీపీ అభ్యర్థి ఈరలక్కప్ప నామినేషన్ సక్రమంగా ఉండటంతో అధికారులు ఓకే చేశారు. అలాగే కాంగ్రెస్ అభ్యర్థి సుధాకర్, టీడీపీ అభ్యర్థి ఎంఎస్ రాజు , బీఎస్పీ అభ్యర్థి ఇందివర్, రాడికల్ పార్టీ ఆఫ్ ఇండియా అభ్యర్థి హనుమంతరాజు, స్వతంత్ర అభ్యర్థులు సునీల్‌కుమార్, ధనరాజు, పవిత్ర, గురుమూర్తి, కరినింగప్ప, లక్ష్మీనరసప్ప, జగన్నాథ్‌ప్రసాద్, ప్రియాంక, రవీంద్ర, ఈరన్న, రాజన్న నామినేషన్లు కూడా సక్రమంగా ఉండడంతో అధికారులు అంగీకరించారు.

6 నామినేషన్ల తిరస్కరణ:

మడకశిర అసెంబ్లీ స్థానానికి దాఖలైన 6 నామినేషన్లను తిరస్కరించినట్లు ఆర్ఓ గౌరీశంకర్‌రావు తెలిపారు. బీఫాం సమర్పించకపోవడంతో సునీల్ కుమార్ టీడీపీ తరుపున వేసిన నామినేషన్‌ను తిరస్కరించినట్లు తెలిపారు. అలాగే వైఎస్సార్‌సీపీ తరుపున తిప్పేస్వామి, టీడీపీ తరుపున మంజునాథ్ వేసిన నామినేషన్‌ను కూడా తిరస్కరించారు. సమాజ్‌వాదీ పార్టీ అభ్యర్థి నామినేషన్ సక్రమంగా లేకపోవడంతో తిరస్కరించామని తెలిపారు. స్వతంత్ర అభ్యర్థులు ఎస్ సునీల్ కుమార్, నరసింహమూర్తి నామినేషన్లు సక్రమంగా లేకపోవడంతో తిరస్కరించినట్లు పేర్కొన్నారు.

రూ.లక్ష ఆర్థిక సాయం



బాధిత కుటుంబంతో ఎమ్మెల్యే అభ్యర్థి ఈరలక్కప్ప

రొళ్ల: మండల పరిధిలోని గిడ్డబొమ్మనహళ్లి గ్రామానికి చెందిన బాధితురాలు భూతమ్మకు వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఈరలక్కప్ప చేతుల మీదుగా రూ.లక్ష ఆర్థికసాయం అందించారు. ఈ నెల 12వ తేదీన హులికుంట గ్రామం నుంచి స్వగ్రామానికి వస్తున్న భూతమ్మ భర్త హనుమంతరాయప్ప (62) రొళ్ల చెరువు సెంటు ఫ్యాక్టరీ వెనుక భాగంలోని జాతీయ రహదారిని దాటే క్రమంలో గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో మృతి చెందారు. ఈ నేపథ్యంలోనే బాధిత కుటుంబానికి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరుపున ఎమ్మెల్యే అభ్యర్థి ఈరలక్కప్ప చేతుల మీదుగా రూ.లక్షను అందించారు. కార్యక్రమంలో తాలూకా అసెంబ్లీ ఎన్నికల ఇన్‌చార్జ్ అనంతరాజు, సర్పంచ్ కరియమ్మ, వైస్ సర్పంచ్ రవికుమార్, సీనియర్ వైఎస్సార్‌సీపీ నాయకులు నగేష్ , రంగారెడ్డి, కాంతరాజు, రవికుమార్, ముద్దారెడ్డి, డీలర్ సుబ్బన్న తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్య లేకుండా చర్యలు



మాట్లాడుతున్న ఎంపీపీ ఈరన్న

అమరాపురం: ప్రస్తుతం ఎండకాలం కావడంతో మండలంలోని గ్రామాల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలని ఎంపీపీ ఈరన్న అధికారులను కోరారు. శుక్రవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ ఈరన్న అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీపీ ఈరన్న మాట్లాడుతూ మండలంలోని ప్రధాన సమస్యల పై చర్చించాలని కోరారు. సభ్యులు మాట్లాడుతూ ఎండకాలం కావడంతో గ్రామాల్లో తాగునీటి కొరత ఉందని, సమస్య పరిష్కారానికి అధికారులు కృషి చేయాలని కోరారు. సంబంధిత అధికారులు మాట్లాడుతూ ఏఏ గ్రామాల్లో తాగునీటి ఇబ్బంది అధికంగా ఉందో గుర్తించి అక్కడ తాగునీటి సమస్య తీర్చడానికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తామన్నారు. ఎంపీడీఓ మునిస్వామి మాట్లాడుతూ ట్యాంకర్ల ద్వారా తాగునీటిని సరఫరా చేయిస్తామన్నారు. జెడ్పీటీసీ సభ్యురాలు స్వారక్క, వైస్ ఎంపీపీలు క్రిష్ణమూర్తి, లలితమ్మ తదితరులు పాల్గొన్నారు.

పావగడలో ప్రశాంతంగా పోలింగ్



ఓటు హక్కు వినియోగించుకున్న ఎమ్మెల్యే వెంకటేశ్

పావగడ: స్థానిక పావగడ అసెంబ్లీ సెగ్మెంట్‌లో శుక్రవారం నిర్వహించిన చిత్రదుర్గం లోక్‌సభ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిశాయి. పట్టణంలోని పీయూ కళాశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాల్లో ఉదయం కొద్దిగా స్పీడ్ అందుకుని మధ్యాహ్నం మందకొడిగా సాగిన పోలింగ్ సాయంత్రం మళ్లీ ఊపందుకుంది. వృద్ధులు, మహిళలు ఓటేందుకు పెద్ద ఎత్తన తరలివచ్చారు. తాలూకాలోని 240 పోలింగ్ కేంద్రాలలో సైతం ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రశాంతంగా ఎన్నికలు జరిగినట్లు పోలీసులు తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే హెచ్‌వీ వెంకటేశ్ తన స్వగ్రామమైన హనుమంతనహళ్లిలో ఓటేశారు. అలాగే సీనియర్ బీజేపీ నేత వెంకట్రామయ్య, సింగపూర్ ఎన్నారై అరవింద్ కేఎస్ తమ ఓటు హక్కును పట్టణంలోని పోలింగ్ కేంద్రంలో వినియోగించుకున్నారు. మొత్తంగా 70 శాతం పోలింగ్ జరిగినట్లు అధికారులు తెలిపారు.



ఓటు హక్కు వినియోగించుకునేందుకు క్యూలైన్‌లో వేచి ఉన్న ఓటర్లు